epaper.manachourasta.com

# మన చౌరాస్తా

The Complete News way

సంపుటి : 01 | సంచిక : 26 | గురువారం | 09.05.2024



# బీజేపీని గెలిపించండి

- కాంగ్రెస్‌కు ఓటేస్తే తెలంగాణకు నష్టం
- రైతులను నిండా ముంచిన బీఆర్ఎస్
- వరంగల్ జనసభలో ప్రధాని మోడీ



**వరంగల్, మన చౌరాస్తా ప్రతినిధి :** లోక్ సభ ఎన్నికల్లో తెలంగాణకు నష్టం చేసే వారికి వేయొద్దని, దేశాన్ని ముందుకు తీసుకువెళ్తున్న బీజేపీని గెలిపించాలని ప్రధాని మోడీ కోరారు. వరంగల్ పార్లమెంట్ బిజెపి అభ్యర్థి అరూరి రమేష్ గెలుపు ఆకాంక్షిస్తూ గ్రేటర్ వరంగల్ పరిధిలోని లక్ష్మీపూర్ లో ఏర్పాటు చేసిన ఓరుగల్లు జన సభలో ముఖ్య అతిథిగా పాల్గొన్న భారత ప్రధాని నరేంద్ర మోడీ మాట్లాడారు. మూడో దశ పోలింగ్ తర్వాత బీజేపీ జోరు మీద ఉన్నదని.. బీజేపీ గెలుపు ఖాయమైందని.. మూడు దశల్లో కలిపి కాంగ్రెస్ గెలిచే సీట్లు కనిపించడం లేదని.. అందుకే ఆ పార్టీ ఇప్పుడు గెలిచే సీట్లను భూతద్దం పెట్టి చూసుకుంటున్నది. నాలుగో దశ తర్వాత మైక్రో స్కోప్ పెట్టుకుని చూడాల్సి ఉంటుందని కాంగ్రెస్ పార్టీని ఉద్దేశించి మోడీ మాట్లాడారు.అహ్మదాబాద్ లోనూ ఇక్కడ భద్ర కాళీ మాత ఉందని...40 ఏండ్ల క్రితమే బీజేపీ వరంగల్ సీటు గెలిచిందని.. ఎప్పుడు కష్టం వచ్చినా బీజేపీకి అండగా ఉంటదని.. అందుకే తమకు వరంగల్ చాలా ముఖ్యమైనదని స్పష్టం చేశారు. దేశాన్ని ఇప్పుడు తప్పుడు వాళ్ళ చేతిలో పెట్టవద్దని కోరారు. ప్రపంచంలో భారత్ ఇప్పుడు నెంబర్ వన్, పిల్లల ఉజ్వల్ భవిష్యత్ కోసం మరోసారి బీజేపీ సర్కారు రావాలన్నారు.

## ఏడాదికో ప్రధాని...

10 ఏండ్ల క్రితం కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నప్పుడు... పెద్ద నగరాల్లో బాంబు పేలుళ్లు, పెద్ద కుంభకోణాలు ఉండేవన్నారు. ఇప్పుడు ఇండియా కూటమి వస్తే ఐదేండ్లు ఒక్కో ఏడాది ఒక్కో పీఎం ఉంటారని.. అది ఇండియా కూటమి కాదని దేశాన్ని బలాత్కార్ కూటమి అన్నారు. సోనియా పుట్టినరోజు రుణమాఫీ చేస్తామని చెప్పినా.. కాంగ్రెస్ ప్రభుత్వం రుణమాఫీ హామీ నెరవేర్చలేదన్నారు. లోక్ సభ ఎన్నికల కోసం ఇప్పుడు ఆగస్టు 15 అంటు అబద్ధాలు ఆడుతున్నారని అన్నారు. సనాతన ధర్మాన్ని తిట్టేవాళ్ళు... దేవునిపై ఒట్టు వేస్తున్నారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఎన్నికల ముందు చెప్పిన ఒక్క హామీని నెరవేర్చలేదని.. పైగా కరెంటు కోతలు పెరిగాయి.. కాంగ్రెస్ నమ్మక ద్రోహ పార్టీ అన్నారు. కాంగ్రెస్ వచ్చినంక తెలంగాణ అభివృద్ధి ఆగిపోవడంతో.. ఖజానా ఖాళీ అయ్యిందని.. ఈ డబ్బులు ఏమవుతున్నాయి. ఆర్ఆర్ టాక్స్... హైదరాబాద్, ఢిల్లీ చెరో భాగం వెళ్తున్నాయి.. కాంగ్రెస్ కు తెలంగాణ ఏటీఎం లాగా అయ్యిందన్నారు. అంబేద్కర్ మత రిజర్వేషన్లు ఇవ్వొద్దని చెప్పారని.. కాంగ్రెస్ కర్ణాటకలో బీసీ రిజర్వేషన్లు ముస్లింలకు ఇచ్చారన్నారు. కాంగ్రెస్ ఎస్సీ, ఎస్టీల యువత ముందుకు వస్తే పెత్తందారులకు ఇబ్బంది అని చూస్తున్నదన్నారు. బీఆర్ఎస్ హయాంలో దళితుడు సీఎం కాలేదు.. దళితబంధు ఇయ్యలేదు.. ఎస్సీ, ఎస్టీ, బీసీలను మోసం చేసి ముస్లింలను బుజ్జగించిందన్నారు. బీజేపీ రామ్ నాథ్ కొవింద్, ద్రౌపది ముర్ములను రాష్ట్రపతి చేసిన సంస్కృతి తమదన్నారు. శరీర రంగును చూసి కాంగ్రెస్ వ్యతిరేకించిందన్నారు. కాంగ్రెస్ పాలన వైఫల్యాలను తెలంగాణ రైతులు భరించాల్సి వస్తుందన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు అవినీతిపై కాంగ్రెస్ ప్రభుత్వం బీఆర్ఎస్ కు మద్దతు ఇస్తుందన్నారు. తెలంగాణ ప్రభుత్వం కేంద్ర అభివృద్ధిని అడ్డుకుంటున్నది.. అయినా టెక్స్ టైల్స్ పార్క్ మంజూరు చేశామన్నారు.



## ఈనెల 10న స్వీప్ ప్రచారాలు

3

- జనగామ కలెక్టర్ రిజ్వాన్ బాషా



## పట్టభద్రుల బరిలోకి మళ్లీ ప్రేమేందర్‌రెడ్డి

2

- ఎమ్మెల్సీ అభ్యర్థిని ప్రకటించిన బీజేపీ



## కాంగ్రెస్‌తోనే దేశం సమగ్రాభివృద్ధి

2

- జనగామ డీసీసీ అధ్యక్షుడు కొమ్మూరి